శ్రీరస్తు

శ్రీ వినాయకాయ నమః

వినాయక వ్రతకల్పము

సంకల్పము

*

పూజా విధానము

*

అష్టోత్తర శతనామావళి

పద్యములు

*

దండకము

*

మంగళహారతులు

*

కథ

*

వెల 50 పై

★ విజయలక్ష్మి పవర్ ప్రెస్ ★

స్టేషన్ రోడ్ :: గుంటూరు-1. :: ఫోన్ : 21285

శ్రీరస్తు

వినాయక ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,।
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే॥

ప్రార్థన॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ,
నిర్విఘ్నంకురు మే దేవ సర్వకార్యేషు సర్వదా॥
వాయనదానం॥ గణేశ ప్రతిగృహ్ణాతు గణేశో వై దదాతిచ
గణేశస్తారకో భాభ్యాం గణేశాయ నమోనమః ॥
ప్రతిగ్రహమంత్రం॥ వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మం సమ
న్వితాం, తుభ్యం దాస్యామి విప్రేంద్ర యథోక్త ఫలదో భవ।
ప్రతిమాదానం-ప్రసీద దేవ దేవేశ ప్రసిద్ధ గణనాయక।
ప్రదక్షిణం కరోమి త్వా ఈశపుత్ర నమోస్తుతే॥
యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే॥
యస్య స్మృత్యాచ నామోక్త్యాతపః పూజాక్రియాదిషు
న్యూనం సంపూర్ణంతాంయాతి సద్యో వందే తమచ్యుతం॥

శుభేశోభనముహూర్తేఆద్యబ్రాహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వతమన్వంతరే, కలియుగే ప్రథమపాదేజంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే కృష్ణా కావేర్యోర్మధ్యప్రదేశే అస్మిన్ వర్తమానేవ్యవహారికచాంద్రమానేనప్రభ వాది షష్టి సంవత్సరాణా. మధ్యే ..సంవత్సరే దక్షిణాయనేవర్ష ర్తౌభాద్ర పదమాసేశుక్లపక్షే చతుర్థ్యాం వాసరేయుక్తాయాం శుభనక్షత్రే శుభ యోగేశుభకరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌమమ ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం సర్వాభీష్ట సిద్ధ్యర్థం సిద్ధివినాయక ప్రీత్యర్థం ధ్యానావాహనాది షోడశోప చార పూజాంకరిష్యే-

శ్లో॥ సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః।
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః।
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః।
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబ, స్కందపూర్వజః॥

వాది షష్టిసంవత్సరాణాంమధ్యే...సంవత్సరే దక్షిణాయనే వర్షర్తౌభాద్ర
పదమాసేశుక్లపక్షే చతుర్థ్యాం...వాసరేయుక్తాయాం శుభనక్షత్రే శుభ
యోగేశుభకరణేఏవంగుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌమమ ధర్మార్థ
కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం
సర్వాభీష్ట సిద్ధ్యర్థం సిద్ధివినాయక ప్రీత్యర్థం ధ్యానావాహనాది షోడశోప
చార పూజాం కరిష్యే॥

—: పూ జా వి ధా న ము :—

శ్లో॥ భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణమ్
విఘ్నాంధకార భాస్వంతం విఘ్న రాజ మహంభజే
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రిం చతుర్భుజం।
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధివినాయకమ్
శ్రీగణాధిపతయేనమః ధ్యాయామి।
అత్రాగచ్ఛ జగద్వంద్యం సురరాజార్చితేశ్వర
అనాథ నాధసర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ॥ ఆవాహయామి.
మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నవిరాజితం।
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥
ఆసనం సమర్పయామి,
గౌరీపుత్ర నమస్తుభ్యం శంకర ప్రియనందన।
గృహాణార్ఘ్యం మాయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతమ్॥
అర్ఘ్యం సమర్పయామి

శ్లో॥ గజవక్త్రినమస్తుభ్యం సర్వాభీష్టప్రదాయక। భక్త్యాపాద్యం మయా
దత్తంగృహాణద్విరదానన॥ పాద్యం సమర్పయామి.
అనాథ నాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత।
గృహాణాచమనం దేవతుభ్యం దత్తంమయాప్రభో॥
ఆచమనీయం సమర్పయామి.
దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం।
మధుపర్కంగృహాణేదం గజవక్త్రినమోస్తుతే॥
మధుపర్కం సమర్పయామి.
స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక।
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణపూజిత॥
పంచామృత స్నానం సమర్పయామి.

గంగాది సర్వతీర్థేభ్యః ఆహృతైరమలైర్జలైః।
స్నానం కురుష్వ భగవన్నుమాపుత్ర నమోస్తుతే।
శుద్ధోదకస్నానం సమర్పయామి.
రక్తవస్త్రద్వయం చారుదేవ యోగ్యంచ మంగళం।
శుభప్రద గృహాణత్వం లంబోదర హరాత్మజ॥
వస్త్రయుగ్మం సమర్పయామి.

రాజితం బ్రహ్మసూత్రంచ కాచనం చోత్తరీయకం। గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్టదాయక॥ ఉపవీతం సమర్పయామి. చందనాగరుకర్పూర కస్తూరి కుంకుమాన్వితం। విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం। గంధాన్ సమర్పయామి. అక్షతాన్ హవళాన్ దివ్యాన్ శాలియాన్ స్తండులాన్ శుభాన్। గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే॥ అక్షతాన్ సమర్పయామి.

సుగంధానిచ పుష్పాణి జాజీకుంద ముఖానిచ।
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే।

అథాంగపూజా:-గణేశాయనమః పాదౌ పూజయామి-ఏకదంతాయ నమః గుల్ఫౌ-శూర్పకర్ణాయనమః జానునీ-విఘ్నరాజాయనమః జంఘే-అఖువాహనాయనమః ఊరూ-హేరంబాయనమః కంటిం-లంబోదరాయనమః ఉదరం-గణనాథాయనమః నాభింగణేశాయనమః హృదయంస్థూలకంఠాయ నమః కంఠం-స్కాందాగ్రజాయనమః స్కంధౌ-పాశహస్తాయనమః హస్తౌ-గజవక్త్రాయనమః వక్త్రం-విఘ్నహంత్రేనమః నేత్రం-శూర్పకర్ణాయనమః కర్ణౌ-ఫాలచంద్రాయనమః లలాటం సర్వేశ్వరాయనమః శిరం-విఘ్నరాజాయనమః సర్వాంగాని పూజయామి,

అథైక వింశతిపత్రపూజా :- సుముఖాయనమః - మాచీపత్రంపూజయామి-గణాధిపాయనమః బృహతీపత్రం-ఉమాపుత్రాయనమః బిల్వపత్రం-గజాననాయనమః దుర్వాయుగ్మం-హరసూనవేనమః దత్తూరపత్రం లంబోదరాయనమః బదరీపత్రం గుహాగ్రజాయనమః అపామార్గపత్రంగజకర్ణాయ నమః తులసీపత్రం-ఏకదంతాయనమః చూతపత్రం-వికలాయనమః కరవీర పత్రం-భిన్నదంతాయనమః విష్ణుక్రాంతపత్రం-వటవేనమః దాడిమీపత్రం-సర్వేశ్వరాయనమః దేవదారుపత్రం-ఫాలచంద్రాయనమః మరువకపత్రం హేరంబాయనమః సింధువారపత్రం - శూర్పకర్ణాయనమః జాతీపత్రం సురాగ్రజాయనమః గతికీపత్రం-ఇభవక్త్రాయనమః శమీపత్రం - వినాయకాయనమః అశ్వత్థపత్రం-సురసేవితాయనమః అర్జునపత్రం - కపిలాయనమః అర్కపత్రం - శ్రీగణేశ్వరాయనమః ఏకవింశతిపత్రాణి పూజయామి.

—: అష్టోత్తరశతనామపూజా :—

♦ ప్రతి నామము మొదట 'ఓం' అని చివర 'నమః' అని చదువవలెను ♦

ఓం గజాననాయ నమః
గణాధ్యక్షాయ
విఘ్నరాజాయ
వినాయకాయ
ద్వైమాతురాయ
ద్విముఖాయ
ప్రముఖాయ
సుముఖాయ
కృతినే
సుప్రదీపాయ
సుఖనిధయే
సురాధ్యక్షాయ
సురారిఘ్నాయ
మహాగణపతయే
మాన్యాయ
మహాకాలాయ
మహాబలాయ
హేరంబాయ
లంబజఠరాయ
హ్రస్వగ్రీవాయ
మహోదరాయ
మదోత్కటాయ
మహావీరాయ
మంత్రిణే
మంగళస్వరాయ
ప్రమధాయ
ప్రథమాయ
ప్రాజ్ఞాయ
విఘ్నకర్త్రే
విఘ్నహంత్రే 30
విశ్వనేత్రే
విరాట్పతయే
శ్రీపతయే
వాక్పతయే
శృంగారిణే
ఆశ్రితవత్సలాయ
శివప్రియాయ
శీఘ్రకారిణే
శాశ్వతాయ
బలాయ 40
బలోత్థితాయ
భవాత్మజాయ
పురాణపురుషాయ
పూష్ణే
పుష్కరోత్క్షిప్తవారిణే
అగ్రగణ్యాయ
అగ్రపూజ్యాయ
అగ్రగామినే
మంత్రకృతే
చామీకరప్రభాయ 50
సర్వస్మై
సర్వోపాస్యాయ
సర్వకర్త్రే
సర్వసిద్ధిప్రదాయ
సర్వసిద్ధయే
పంచహస్తాయ
పార్వతీనందనాయ
ప్రభవే
కుమారగురవే 60
అక్షోభ్యాయ
కుంజరాసురభంజనాయ
ప్రమోదాత్తాయ
మోదకప్రియాయ
కాంతిమతే
ధృతిమతే
కామినే
కపిత్థపనసప్రియాయ
బ్రహ్మచారిణే
బ్రహ్మరూపిణే 70
బ్రహ్మవిద్యాదానభువే
జిష్ణవే
విష్ణుప్రియాయ
భక్తజీవితాయ
జితమన్మథాయ
ఐశ్వర్యకారణాయ
జ్యాయసే
యక్షకిన్నరసేవితాయ
గంగాసుతాయ
గణాధీశాయ 80
గంభీరనినదాయ
వటవే
అభీష్టవరదాయ
జ్యోతిషే
భక్తనిధయే
భావగమ్యాయ
మంగళప్రదాయ
అవ్యక్తాయ
అప్రాకృతపరాక్రమాయ
సత్యధర్మిణే 90
సఖ్యే
సరసాంబునిధయే
మహేశాయ
దివ్యాంగాయ
మణికింకిణీమేఖలాయ
సమస్తదేవతామూర్తయే
సహిష్ణవే
సతతోత్థితాయ
విఘాతకారిణే

విష్వద్భృశే	ఉన్మత్తవేషాయ	సర్వైశ్వర్యప్రదాయ
విశ్వరక్షాకృతయే	అపరజిజితే	ఆక్రాంతచిదచిత్ప్రభవే
కళ్యాణగురవే	సమస్తజగదాధారాయ	శ్రీవిఘ్నేశ్వరాయనమః

శ్రీ గణాధిపతయే నమః

అష్టోత్తర శతనామపూజాం సమర్పయామి.

శ్లో॥ దశాంగంగుగ్గులో పేతం సుగంధం సుమనోహరం
ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదోభవ॥ (ధూపమాఘ్రాపయామి)
సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాజ్యోతితం మయా
గృహాణ మఙ్గళందీప మీశపుత్ర నమోస్తుతే॥ (దీపం దర్శయామి)
సుగన్ధా న్సుకృతాన్ శ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్

భక్ష్యం భోజ్యంచలేహ్యంచ చోష్యం పానీయ మేవచ।
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక॥
(నైవేద్యం సమర్పయామి)

సచ్చిదానంద విఘ్నేశ పుష్కలాని ధనానిచ।
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వవినాయక॥
(సువర్ణపుష్పం నమర్పయామి)

పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం
కర్పూర చూర్ణం సయుక్తం తాంబూలం ప్రతిగృహ్యంతామ్॥
(తాంబూలం సమర్పయామి.)

ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలై స్తథా।
నీరాంజనం మయాదత్తంగృహాణవరదోభవ (నీరాజనం సమర్పయాము)
అథదూర్వాయుగ్మపూజా :- గణాధిపాయనమః దూర్వాయుగ్మంపూజయామి ఉమాపుత్రాయనమఃదూర్వా-అఘువాహనాయనమఃదూర్వా-వినాయకాయనమః దూర్వా - ఈశపుత్రాయనమఃదూర్వా-సర్వసిద్ధి ప్రదాయకాయనమః దూర్వా - ఏకదంతాయనమః దూర్వా - ఇభవక్త్రాయ నమః దూర్వా-మూషక వాహనాయనమః దుర్వా-కుమార గురవేనమః దూర్వాయుగ్మం పూజయామి,

గణాధిప నమస్తుభ్యం ఉమాపుత్ర గజానన
వినాయకశతనయ సర్వసిద్ధి ప్రదాయక॥

ఏకదంతైక వదన తథామూషికవాహన
కుమారగురవే తుభ్యం అర్పయామి సుమాంజలిం ॥
(మంత్రపుష్పం సమర్పయామి.)

ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదక ప్రియ ।
నమస్తే విఘ్న రాజాయ నమస్తే విఘ్న నాశన ॥
(ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.)

అర్ఘ్యం గృహాణ హేరంబసర్వభద్ర ప్రదాయక ।
గంధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన ॥
(పునరర్ఘ్యం సమర్పయామి.)

యంబ్రహ్మవేదాంతవిదోవదంతి పరంప్రధానం పురుషంతథాన్యేవిశ్వోద్గతే కారణమీశ్వరం వాతస్మైనమోవిఘ్న వినాయకాయ నమస్తుభ్యంగణేశాయ నమస్తే విఘ్ననాశన, ఈప్సితం మేవరం దేహి పరత్రచ పరాంగతిం

ప్రార్థన॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ,
నిర్విఘ్నంకురు మే దేవ సర్వకార్యేషు సర్వదా॥
వాయనదానం ॥ గణేశ ప్రతిగృహ్ణాతుగణేశో వైదదాతిచ
గణేశస్తారకో భాభ్యాంగణేశాయ నమోనమః ॥
ప్రతిగ్రహమంత్రం॥ వినాయకస్య ప్రతి మాం వస్త్రయుగ్మం సమన్వితాం, తుభ్యం దాస్యామి విప్రేన్ద్రి యథోక్త వరదోభవ॥
ప్రతిమాదానం-ప్రసీద దేవదేవేశ ప్రసిద్ధ గణనాయక
ప్రదక్షిణం కరోమి త్వా మీశపుత్ర నమోస్తుతే॥
యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే॥
యస్యస్మృత్యాచ నామోక్త్యాతపః పూజాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణంతాంయాతి సద్యో వందేతమచ్యుతం ॥

వినాయకుని పద్యములు

సీ॥ శ్రీసదాశివపుత్రు శ్రీమీర పూజింతు తొలుత గంధమ్ములు తుమ్మిపూలు
పొగడపువ్వులు, మంచిపొన్నలుకలిగొట్టుమల్లెసంపెంగలు మొల్లవిరులు
మాచి పత్రియుమరియుమారేడు దళములు ధవళంబులును దెచ్చితగినరీతి
జాంబవంబులు విరజాజి సుమంబులు మోదకంబులతోడ మోదమలర,

తే॥ భాద్రపదశుద్ధ చవితిని భక్తిమీర మిమ్ముసేవింతు నాకోర్కెలిమ్ముదేవ
పార్వతీపుత్రగణనాథ పాపనాశ । విఘ్నసంహార పశ్యేశవిఘ్నరాజ॥

సీ॥ సిద్ధివిఘ్నేశ్వర ప్రసిద్ధిగాఁబూజింతు నొనరంగ నిరువదియొక్క ప్రతి
దానిమ్మ మరువమ్ము దర్భవిష్ణు క్రాంతి ఉమ్మెత్త దుర్వార ఉత్తరేణి
కలువలు మారేడు గన్నేరు జిల్లేడు దేవకాంచ రేగు దేవదారు.
జాజిబల్ రక్కసి జమ్మి దాచనపువ్వు మాచిపత్రిగరికి మంచి మొలక
(అగరు గంధాక్షతధూపదీప నైవేద్య తాంబూల పుష్పోపహారములను

తే॥ భాద్రపద శుద్ధ చవితిని పగటివేళ కుడుములును నానుబ్రాలునుండ్రాళ్లు
పప్పుపాయసమున్ జున్ను తేనెలు భక్తిమీర । కోరిబూజింతు నిన్నెపుడు
కోర్కెమీర ॥

కం॥ అటుకులు కొబ్బరిపలుకు । చిటిబెల్లము నానుబ్రాలు చెరుకురసంబున్
నిటలాక్షు నగ్రసుతునకు । బటుతరముగ విందుచేసి ప్రార్థింతుమదిన్ ॥

కం॥ గారెలు, బూరెలు, పూర్ణబూరెలు, ఉండ్రాళ్ళు, లడ్లు, పులిహోరయుమేల్
పూరీలు పాయసము లింపారగ నర్పించికొల్తు నంచితభక్తిన్ ॥

విఘ్నేశ్వరుని దండకము

శ్రీపార్వతీపుత్ర లోకత్రయస్తోత్ర సత్పుణ్యచారిత్రభద్రేభవక్త్రా మహాకాయ కాత్యాయనీనాథ సంజాతస్వామీశివా సిద్ధివిఘ్నేశ నీపాద పద్మంబులన్ నీదుకంఠంబునీబొజ్జనీమోమునీమౌళిబాలేందుఖండంబు నీవాల్గు హస్తంబు లంబోదరంబున్ సదా మూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్నితొండంబు నీగుజ్జు రూపంబు నీశూర్పకర్ణంబునీనాగ యజ్ఞోపవీతంబు నీభవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీగంధమున్ గుంకుమం బక్షతల్లాజులున్ చంపకంబుల్ తగన్ మల్లెలు న్మొల్లలున్మంచి దూర్వంబులందెచ్చి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి పూజించి సాష్టాంగమున్ జేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటిపండ్లున్ మరిన్ మంచివౌ నిక్షుఖండంబులు న్రేగుబండ్లప్పడంబుల్ వడల్ నేయిబూరెల్ మరిన్ చొక్కమా చల్మిడిం బెల్లము న్నేతి నెయ్యున్నుజున్ను బాలాజ్యమున్నానుబియ్యంబు బిల్వంబుమేల్ బంగరున్ బళ్ళెమందుంచి నైవేద్యమున్ జేసి నీరాజనంబున్ నమస్కారముల్ చేసి విఘ్నేశ్వరానిన్ను బూజింపకే యన్యదైవంబులన్ బ్రార్థనల్సేయుటల్ కాంచనంబొల్లకే యిన్మదాగోరుచందంబుగాదే మహాతేజ యోభక్తమందార యోసుందరాకార యోభాగ్యగంభీర యోదేవచూడామణీ లోకరక్షామణీ స్వామి నిన్నెంచ నేనంత దాసదాసాను దాసుండ రామాభిధానుండ నన్నిపుడు చేబట్టి సుశ్రేయునిం జేసి శ్రీమంతుగా

జూచి హృత్పద్మ సింహాసనారూఢత విన్నర్ప్య రావాడు చేకాడు. నిర్గలిచి ప్రార్థించు భక్తాళికిన్ కొంగుబంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియు నిర్విద్యయు న్నాడియున్ బుత్రపౌత్రాభివృద్ధిన్ బాగుగా గల్గజేసి కృపన్ గావుమంటి విఘ్నరా వందనంబుల్ శ్రీగణేశాయనమస్తే నమస్తేనమః

పంచరత్నములు

1. సామజానన నీ మహాత్మ్యము-సన్నుతింపగ, విందురా- వేమరుం గొనియాడు నరులను - వింతగా మదినెంచురా- ప్రేమమీరంగ సాధుజనుల స్వామి నీవ గందురా - కామితార్థ ఫలప్రదాయక - కంచు తేరు వినాయకా॥

2. నీమహత్త్వము లెల్ల ధరలో నిత్యమై వెలుగొందురా- ఓ మహాత్మక భావపోషక-ఒప్పమూషక వాహనా । వామ యంచన పుత్రతామర - వాసవాది సురార్చిత । కామితార్థ ఫలదాయక - కంచు తేరు వినాయక ।

3. తూర్యములు మ్రోయంగ భక్తితో నీకొసంగెడి పువ్వులన్ । ఆర్యులందరు దెత్తురప్పుడు అంబుజాసన వారలన్ కోటి సూర్యప్రభల చెలంగగ-సొబగు మీరెడు కాంతులన్ కార్యసిద్ధి ఫలప్రదాయక - కంచు తేరు వినాయకా॥

4. ఘుమఘుమమున నానుబియ్యము - చాల కొబ్బరి కాయలున్ । కోమలాంగులు దెత్తురెప్పుడు కుడుములున్ బూర్ణంబులున్ । నా మనోహరమైన చక్కెర నీకు నే నెటు లిత్తురా కామితార్థ ఫలప్రదాయక-కంచు తేరు వినాయకా।

5. రాజపూజిత రాజశేఖర రాజరాజమనోహరా। భూమి పాలక భోగిభూషణ బుధజనోన్నతకీర్తిదా। నా మనోహర కరుణాసాగర-నాథనాథ వినాయకా। కామితార్థ ఫలప్రదాయక - కంచు తేరు వినాయకా॥

వినాయకుని మంగళహారతులు

శ్రీశంభుతనయునకు సిద్ధిగణనాథునకు వాసిగల దేవతావందితు
నకు। ఆసరస విద్యలకు నాదిగురువైనట్టి భూసురోత్తములోక
పూజితునకు జయమంగళం నిత్య శుభమంగళం॥

సుచిరముగ భాద్రపద శుద్ధచవితియందు పొసగ సజ్జనులచే
పూజగొనుచు శశిచూడ రాకున్న జేకొంటినొక వ్రతము-పర్వ
మున దేవగణపతికి నిపుడు ॥జయ॥

పార్వతీ పుత్రునకు భవ్యగాత్రునకు నిర్వికల్పునకబ్జనేత్రున
కును। గీర్వాణస్తోత్రునకు కీర్తిసంపన్నునకు పర్వమున వెలయు
గణపతికి నిపుడు జయమంగళం నిత్య శుభమంగళం ॥ 3

వెంకిపళ్ళెరమున వెలలేనిముత్యాలు పొందుగా నీలాలుపోర్ల
జేసి ముద్దైన హారములు మెడనిండ ధరించి దండిగా నీకిత్తు
ధవళారతి॥ జయమంగళం నిత్యశుభమంగళం॥ 4

పువ్వుల నిలుగొల్తు పుష్పాంజలిని గొలుతు గంధంబునను
గొలుతు కస్తూరితో। నెప్పటికి నినుగొలుగు నేక చిత్తంబుగా
బాయక నినుగొల్తు విఘ్నేశ్వర ॥జయ॥ 5

అంబికాతనయునకు నలమహావేల్పునకులంబోదరాధీశలతకుణు
నకు। కుంభినీవిద్యలకు గురువైన స్వామికిని మాకుబుద్ధిచ్చు దేవ
గణపతికి నేడు ॥జయ॥ 6

నేరేడు మారేడు నెలవంక మామిడియు దూర్వార చెంగల్వ
యుత్తరేణి। వేరువేరుగ దెచ్చి వేడ్కతో పూజింతుపర్వమున
వెలయు దేవగణపతికినిపుడు ॥జయమంగళం నిత్య॥ 7

ఓబొజ్జ గణపయ్య నీబంటు నేనయ్య యుండ్రాళ్ళమీదికి
దండుబంపు కమ్మని నేయియు కడుముద్దపప్పును బొజ్జనిండాపోసి
పొందుగాను ॥జయ॥ 8

పాలవెల్లియు గట్టిపంచముగ్గులు పెట్టిపువ్వులు మారేడుప్రతి
దెచ్చికలువ రేకులుదెచ్చి అన్నియును ధరించి చక్కగా
పూజలు చేసికొలుతు ॥జయ॥ 9

దేవాది దేవునకు దేవతారాధ్యునకు దేవేంద్రవంద్యునకు దేవు
నకును దేవతలు మిముగొల్చి తెలిసిపూజింతురు భవ్యుడగు
దేవగణపతికి నిపుడు ॥జయ॥ 10

వినాయకుని వ్రతకథా ప్రారంభము

సూత మహాముని శౌనకాదిమునులకు చంద్రదర్శనదోష నివారణము విఘ్నేశ్వరనోత్పత్తియు చెప్పదొడంగెను. అసు రేంద్రుడను రాక్షసుడు యుద్ధములో దేవేంద్రునిచే నోడితన గురువగుశుక్రాచార్యునకుతనపరాభవముజెప్పియిందున కేమి యుపాయమని ప్రార్థించ నా శుక్రుం డిట్లనియె మేరుపర్వత మున తపస్సుజేయు మాతంగ మహామునిని బొందిన సుందరికి దేవేంద్రుని జయించు పరాక్రమవంతుడు గలుగునని చెప్పగా ఆ రాక్షసుడు ఇంటికివచ్చి యీ వృత్తాంతము తన భార్యతో జెప్పి సమ్మతిపరచి తన భార్యనే ఆమునివద్దకు పంపెను అప్పు డామె యా మునివద్దకుబోయి చూచి నిష్కాముకు డనితోచి కన్నులుమూసి అఖండతప మొనరించు ఈయనను పొందు టెట్లు సంతతిబడయక యేమొగముతో నామగనికడకు బోవు దునని విచారపడి ఆయన యెదుట తానుచు యోగినీవృత్తిని తపముగావించుచుండ గొంతతడవున కామునీంద్రుడుకన్నులు తెరచి యెట్టయెదుట క్రీడించుచున్నగజమిథునంబులనుగాంచి మన్మథ వికారంబునొందుట దానవాంగన యెరింగి తగుసమ యంబని మునీంద్రునెదుర్కొని నమస్కరించిన, నామునీశ్వరు డామెయిష్ట మెరిగిగిఆమెనాడ యేనుగుగమ్మని యానతిచ్చితాను

మగ యేనుగయి దానితో క్రీడింప గజముఖాసురు డను కుమారుడు కలిగెను. వాడు బాల్యక్రీడలయందే పెద్ద బండలను స్వర్గలోకమందలి దేవతాగృహములపై నెగుర వేయ మొదలిడ నమ్మునీశ్వరుడా దుండగములకు భయపడి యా దానవాంగన నిజచరిత్రమరసినావలనం గదా మూడు లోకములవారికి కష్టము కలిగెనని చింతిల్లి వానివదలి మరియొక చోటునకుబోయి తపం బాచరించుచుండెను

అంత దానవకాంత కుమారుని వెంటబెట్టుకొనిబోయిభర్తకు ఒప్పగించెను శుక్రాచార్యుడది తెలిసికొని "గజముఖాసురా! నీవు శంకరునిగూర్చి తపస్సుచేసిఇంద్రాదులువశ్యులై యుండునట్లును యే యాయుధముల చేచావు లేకయుఒక్కచో మరణమొదవిన పునర్జన్మ లేకుండగను వరములగొను" మనినట్లా గజాముఖాసురుడు ఘోరతపస్సున శంకరుని మెప్పించివరములను బొందె అంత తండ్రికొడుకులు చతురంగబలసమేతులై ఇంద్రాదులను బాధించి వారిచే దాస్యము జేయించుకొనుటయు వారిబాధనోర్వలేక ఒక చోనాలోచించుకొని బ్రాహ్మదేవునినద్దకుబోవుటయు బ్రహ్మవారి న్వెంట బెట్టుకొని వైకుంఠవాసుడగు విష్ణుమూర్తితో కైలాసమున కేగిశంకరునకీవృత్తాంతమంతయువినిపించి గజముఖాసురుని జయించునొక కుమారుని కనవలసినదని పలు తెరంగుల వేల్పులందఱు వేడుకొనిరి. అప్పుడాయన వారినందరిని కరుణించి మీయభీష్టంబు దీర్చెదనని యభయమిచ్చి పంపెను.

అంత కైలాసమున పార్వతీదేవి అభ్యంజన స్నానము ఆచరించుచూ నలుగుపిండితో నొక బొమ్మనుచేసి ప్రాణప్రతిష్ఠచేసి వాకిట కాపుంచెను. స్నానముచేసి సర్వాభరణభూషితయైపతిరాక కెదురుచూచుచుండెను. అంతపరమశివుడు

వచ్చి లోనికిపోబోవ వాకిటనున్న యా బాలకుడు అడ్డగింప త్రిశూలముచే వాని కంఠంబు దునిమి లోనికేగి పార్వతీదేవి కానందము కలిగించె వారిరువురి సంభాషణలో వాకిటనున్న బాలునిప్రసంగము రాగా వాని మరణమువిని పార్వతి దుఃఖించె

అంతమహేశ్వరుడు తాఁజేసినపనికివగచి తాఁదెచ్చినగజాసురుని శిరంబు నాబాలుని కతికించి ప్రాణంబొసంగి గజముఖుడనునామంబిడి పుత్రప్రేమతో పెంచుకొనుచుండిరి ఇతడు అనింద్యుడనునొక యెలుకనువాహనముగ జేసికొనివర్థిల్లుచుండెను

పార్వతీ పరమేశ్వరులు ప్రణమిల్లిన కొడుకునుతొడలపై నిడుకొని శంకరుడు ముద్దుకొని ప్రమథ గణములకు అధిపతివై ప్రథమపూజ్యుడవై యుండెదవని దీవించి దేవతాసైన్యసమేతుండవై భూతగణవాహనాధుడవై మాతంగనామక పురాధిపతియైనగజముఖాసురునిసంహరించి ఇంద్రాది దేవతలకు వారి వారి పదవుల నొసంగుమని యాజ్ఞయిచ్చి బంపెను. వినాయకుండు జనకాజ్ఞానుసారముగ ప్రమథగణసైన్యంబులతో దండయాత్రవెడలి వానితో మార్కొని ఘోరయుద్ధంబు జేసివాడేయాయుధాస్త్రంబులచేత జావడని గ్రహించి తన వామదంతంబు నూడబెరికి ప్రయోగింప నది యా రాక్షసుని వక్షంబు భేదించి క్షీరసముద్రంబున మునిగి పరిశుద్ధంబయి యా దంతంబు మరల వినాయకహస్తంబు నాశ్రయించె ఆగజముఖాసురుండును తన శరీరమునవలి మూషికరూపుండయి విఘ్నేశ్వరునికి వాహనంబై ఆయనను మోయుచుండెను. అప్పుడింద్రాది దేవతలు కష్టములు దొలగుననిపరమానంద సంభరితులయ్యె బహుప్రకారంబుల షోడశోపచార స్తోత్రపూజలు గైకొని తాండవంబొనరింప వినాయకుడు ప్రీతుండయియుండ మింటనున్న చంద్రుడు వినాయకుని వికృతరూపంబును మూషిక

వాహనంబునుగనిపకపక నవ్విన చంద్రుని వినాయకుఁడుజూచి మహోగ్రుడై 'ఓరి దురాత్మ నన్ను జూచి నిష్కారణముగా నవ్వితివి గాన నీవింతనుండి యసాధ్యములయిన వ్యాధులం గ్రసింతువు నిన్నుజూచెడివారు పాపాత్ములయి నశింతురని శపించె అంత నా దేవబృందం బదరి వినాయకస్వామిదరిజేరి "ఓస్వామీ చంద్రునిజూడక యుండుటయసాధ్యముగాన ఈదినంబునమాత్రము జూచెడివారు నిందాస్పదులయి పాపమున నుండునట్లు అనుగ్రహింపుమనిపలువిధముల బ్రార్థింపఅట్లేయనిఅంగీకరించి దేవతలవీడ్కొల్పె అంతసూతుండు ఈదినంబున తప్పక శమంతకోపాఖ్యానంబువినెడు కారణంబు దెలుప దొడంగెను.

మున్నొకప్పుడు వినాయకచవితి పండుగనాటి రాత్రి శ్రీకృష్ణుండు మింటివంక చూడక గోష్టంబునకుబోయి పాలు పితుకుచు పాలలో చంద్రుని ప్రతిబింబమునుజూచి ఆహా! ఇక నా కెట్టియపనింద రానున్నదోయని సంశయమున నుండెను. కొన్నాళ్ళకు సత్రాజిత్తుసూర్యవరముచే శమంతకమణిని సంపాదించి ద్వారకాపట్టణమునకు శ్రీకృష్ణ దర్శనార్థము బోవ శ్రీకృష్ణుడు మర్యాదలొసగి ఆ మణితన కిమ్మని యడిగిన అతడది ఎనిమిది బారువుల బంగారము దినమున కొసంగునట్టి దేమందమతి యయిన నివ్వగలడా! యని ఇంటికేగెను. అటుమీద నొకనాడా సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుండా శమంతకమును కంఠమున ధరించి వేటాడ నడవికి జననొకసింహామామణిని మాంసఖండమను భ్రమచే వానింజంపి యా మణిని గొనిపోవుచుండ నొక భల్లూక మాసింగమును దునిమి యా మణింగొని తనకొండబిలమున తొట్టిలో బవళించియున్న తన కుమార్తెయగుజాంబవతికి వేడుకార్థ మొసంగెను. మఱునాడు సత్రాజిత్తు తమ్ముని మృతివిని కృష్ణుడు మణినియ్యలేదని తన

సోదరునిజంపి రత్నమపహరించెనని పట్టణమునచాటె. అది కృష్ణుండు విని నాడు క్షీరమున చంద్రబింబమును చూచిన దోషంబని యెంచి దానిం బాపుకొన బంధుసమేతుండయి యరణ్యమునకుంబోయి వెదుకగా నొకచోట ప్రసేనకళేబరం బునుసింహపు కాలిజాడనుపిదప భల్లూకచరణవిన్యాసంబులు గాన్పించె ఆ దారినిబట్టి పోవుచుండనొక పర్వతగుహాద్వార మును దానిలో నామణి భ్రమచే నాడుకొను బాలికను గని అచటకుబోయి ఆమణి చేతబుచ్చుకొని వచ్చుచున్న తఱి ఆ బాలిక ఏడవదొడంగె అంతదాది కేకలు వేసెను. భల్లూ కేశ్వరుడదివిని రోషభీషణములతో పయింబడ ఆ యిరువురు నిరువదియెనిమిది రేయింబవళ్లు ముష్టియుద్ధముచేయునెడ భల్లూ కేశ్వరునకు బలము తగ్గుటచే పూర్వము శ్రీరాముడు తనకు వరమిచ్చినది జ్ఞప్తికివచ్చి కృష్ణుడని భావించి తగుపూజలుచేసి క్షమింపుమని ప్రార్థించి మణిసహితముగా తన కుమారియగు జాంబవతిని భార్యగా నొసగెను అండ శ్రీకృష్ణుడు తన ఆల స్యమునకుపరితపించుచు బంధుమిత్ర సైన్యములకు ఆనందము కలిగించి పురముచేరి సత్రాజిత్తుని రావించి పిన్న పెద్దలను చేర్చి యావద్వృత్తాంతము జెప్పి శమంతకమణినొసగినఆసత్రా జిత్తు 'అయ్యో! లేనిపోని నిందమోపి దోషములకు పాల్పడితి నని విచారించి మణిసహితముగా సత్యభామను భార్యగా సమ ర్పించి తప్పు క్షమింపుమని వేడుకొనెను. శ్రీకృష్ణుడును సత్య భామను గైకొని మణివలదని మరల నొసగి వారిని సంతోష లను జేసి పంపెనని శౌనకాది మహామునులకు సూతుడు విని పించి వారిని వీడ్కొని నిజాశ్రమమున కరిగెను. ఈకథ విను వారికి భాద్రపదశుద్ధ చవితి దినమందు చంద్రుని చూచిన దోషము ప్రాప్తించదు.

సంపూర్ణము.

కీ॥శే॥ శ్రీ యకమా వెంకటస్వామి గారు



Art by Yakama Phani Kumar
(Grandson of
Sri Yakama Venkata Swamy Garu)

ఈ పుస్తకము
శ్రీ వినాయక వ్రతకల్పము
సేకరించి, దాచినది
శ్రీ యకమా వెంకటస్వామిగారి
కుమారుడు
యకమా నాగేశ్వరరావు
మరియు
మనుమడు
యకమా ఫణికుమార్

శ్రీ వినాయక వ్రతకల్పము పుస్తకమును మేము గుంటూరు సాంబశివపేట నందు
మేము 1986వ సంవత్సరము వరకు నివసించాము. తరువాత డొంకరోడ్డు, వల్లూరివారితోటకు వచ్చాము.
సాంబశివపేటలో నివసించునపుడు ప్రతి సంవత్సరము వినాయకచవితినాడు
మా నాన్నగారు శ్రీ వెంకటస్వామిగారు
ఆయన చదువుతూ మా చేత చదివించెడివారు. మనుమడు ఫణికుమార్ కూడా పాలుపంచుకునేవాడు.

ఈ పుస్తకమును జాగ్రత్తగా పి.డి.ఎఫ్.చేసి ముందు తరాలవారికి
అందజేయుట మా లక్ష్యం.

PDF by : Yakama Nageswara Rao Varma